విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 18 ఏప్రిల్ 2026

జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపండి
వర్కింగ్ జర్నలిస్టులకు కంటి అద్దాలు పంపిణీ

అనంతపురం, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉండడం వల్ల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా ప్రమాదకరమని జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయం నందు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి సమాచార శాఖ ఏడి బాలకొండయ్య సీనియర్ జర్నలిస్టులు ఆజాద్ మారుతి
షేక్ బికారి కుళాయి స్వామి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నామని అందుకే కార్యక్రమాలు నిర్వహించామని ఐ క్లినిక్ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఇటీవల మరణించిన ఆంధ్రజ్యోతి రవికుమార్ సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని వారి కుటుంబాలకు ఉద్యోగము ఇంటి పట్టా ఇల్లు ఆర్థిక సహకారం అందించాలని మచ్చా రామలింగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాలు ఆంధ్ర జ్యోతి రవికుమార్ కాలువ రమణ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున కావాల్సిన సహకారం ఇవ్వడం జరుగుతుందని పరిశీలించి వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు ఎప్పుడూ జిల్లా యంత్రాంగం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని జర్నలిస్టులు జిల్లా

అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు ఇటువంటి కార్యక్రమం జర్నలిస్టులకు నిర్వహించడం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కృషి అభినందనీయమని అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు

రవికాంత్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు తమ సంస్థ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని వచ్చే వారం పరీక్షలు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని రవికాంత్ రమణ అన్నారు సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను రవికాంత్ రమణాను జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతులమీదుగా జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ జర్నలిస్టులను అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్ ఫోటోగ్రాఫర్ మారుతి మల్లికార్జున రాము బాలు వేణుగోపాల్ శ్రీనివాస్ రెడ్డి సాయి మురళి ప్రకాష్ కృష్ణబాబు శ్రీనివాసులు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఆదుదాం ఆంధ్రలో అవినీతి ఫుల్.. అవగాహన నిల్
శాప్ చైర్మన్ రవినాయుడు ఆరోపణలు

అనంతపురం, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదుదాం ఆంధ్ర కార్యాక్రమంలో అవినీతి చూస్తే ఫుల్ గా ఉందని.. అవగాహన మాత్రం నిల్ గా కనిపించిందని.. శాప్ ఛైర్మన్ రవినాయుడు విమర్శలు చేశారు. రాయదుర్గం పర్యటనలో భాగంగా ఆయన అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. స్థానిక అర్బన్ టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రవినాయుడు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం అర్బన్ టీడీపీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు "ఆదుదాం ఆంధ్ర" పేరుతో క్రీడా శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రచారం కోసం క్రీడా పరికరాలపై తన ముఖచిత్రాన్ని ముద్రించి టీ-షర్టు, బ్యాట్లు, కిట్లు వంటి సామగ్రిపై వినియోగించారని ఆరోపించారన్నారు. అప్పటి క్రీడా శాఖ మంత్రికి సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు. "ఆదుదాం ఆంధ్ర" పేరుతో భారీ కుంభకోణం జరిగిందని, దానికి 'జగన్ మోహన్ రెడ్డి కుంభకోణం' అని పేరు పెట్టవచ్చన్నారు. ఈ వ్యవహారంలో సుమారు 40 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని.. దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా, క్రీడా శాఖ మంత్రిగా పని చేసిన రోజా తనకు రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడుని విమర్శించడం సరికాదన్నారు. ఆమెకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన వ్యక్తిని తూలనాడుతూ తన మనస్తత్వాన్ని ప్రదర్శించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం క్రీడా పాలసీ లేకుండానే శాఖను నడిపిందని విమర్శించిన రవి నాయుడు అదే నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే ప్రతి జిల్లాకు క్రీడా సామగ్రి అంది ఉండేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ... పెండింగ్‌లో ఉన్న క్రీడా మైదానాలు, స్టేడియంలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా, 3% హోరిజాంటల్ రిజర్వేషన్ విధానంలో మెగా డీఎస్సీ ద్వారా 421 పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, తాడిపత్రి, రాయదుర్గం, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో క్రీడా వికాస్ కేంద్రాలను పూర్తిచేసి త్వరలోనే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రవి నాయుడు పేర్కొన్నారు.

అసైన్డ్ భూముల్లో రెడ్డి దౌర్జన్యం

- డి.పట్టా భూమల్లో బిఎస్ కేశవరెడ్డి అత్యుత్సాహం
- తనది కాని భూమిని తనదేనంటూ భూ ఆక్రమణ
- న్యాయం కోసం రంగంలోకి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నేరిమెట్ల ఎల్లన్న

ఆత్మకూరు, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలంలో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఢీపట్టా భూమిని ఒక అగ్రవర్ణానికి చెందిన రెడ్డి దౌర్జన్యంగా మహిళల భూమిని ఆక్రమించుకున్న ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ఆత్మకూరు మండలం ముట్టాలకు చెందిన ఇద్దరు మహిళలకు పెద్దక్క, సాకే ముత్యాలక్క లకు 2008 భూ పంపిణీలో ప్రభుత్వం 10 ఎకరాలకు అసైన్మెంట్ పట్టాను మంజూరు చేసింది. అప్పటినుండి మహిళల భూమిని సాగు చేసుకుంటూ 10 ఎకరాల భూమిలో మామిడి మొక్కలు నాటారు. అయితే వాతావరణ పరిస్థితుల వల్ల కాలక్రమమైన భూగర్భ జలాల అడుగంటి పోవడంతో భూ యాజమానులు బ్రతుకు తెరువు కోసం జిల్లా కేంద్రానికి వలస వెళ్లారు. అదే క్రమంలోనే మహిళా రైతులు వలస వెళ్లిన పరిస్థితులను పసిగట్టిన ఆత్మకూరు మండలం అగ్రవర్ణానికి చెందిన బి.ఎస్ కేశవరెడ్డి కి మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్మెంట్ పట్టా పై కన్ను పడింది. ఎలాగైనా భూమిని ఆక్రమించాలని భావించిన బిఎస్ కేశవరెడ్డి...తనది కానీ భూమిని సొంతం చేసుకోవాలని ఆశపడ్డాడు.అయితే బిఎస్ కేశవరెడ్డి చక చక నకిలీ డాక్యుమెంట్లను సృష్టించుకొని ఏకంగా భూమిలో చొరబడి సాగు చేసుకున్నాడు. దాంతో మహిళ రైతులు బిఎస్ కేశవరెడ్డి ని భూమిలోకి రానికుండా అడ్డుకోబోగ

మహిళ భూ యాజమాన్యాలపై బిఎస్ కేశవరెడ్డి విచక్షణారహితంగా కొట్టగా దాడిచేయగా.. ఆ మహిళ రైతులు భయపడి నిస్సహాయ స్థితిలో ఏం చేయాలో అర్థం కాక ఏకంగా జిల్లా కలెక్టర్ కు, తహశీల్దారు కు , మరియు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. దౌర్జన్యంగా భూమిని ఆక్రమించిన బిఎస్ కేశవరెడ్డి పై నాడు పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం, దాంతో భూమిని ఆక్రమించిన బిఎస్ కేశవరెడ్డి వ్యవహారం కాస్త మూనాళ్ళ ముచ్చట అయింది. ఎట్టకేలకు కలెక్టర్ ఆదేశాలతో తహశీల్దారు, పోలీసులు భూమి లోకి వెళ్లి భూ కబ్జారుడైన కేశవరెడ్డిని తరిమికొట్టి బయటికి నెట్టేశారు. వెంటనే ఆక్రమణకు గురైన ఆ భూమిని యాజమానులకు ఒప్ప జెప్పారు. దాంతో తనది కాని భూమిని ఆక్రమించిన బిఎస్ కేశవరెడ్డి భూఅక్రమ వ్యవహారం కాస్త మూనాళ్ళ ముచ్చటే అయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ జిల్లా అధ్యక్షులు నరిమెట్ల ఎల్లన్న దళిత సంఘం నాయకులు, బాధిత రైతులకు భరోసా కల్పించారు.

రాజ్యాంగం అందరికీ సమానమే.. కొండపల్లి ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

కనగానపల్లి, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
సత్యసాయి జిల్లా కనగనపల్లి మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కొండపల్లిలో జరిగిన అవాంఛనీయ ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం మొత్తం భారత రాజ్యాంగంపైనే నడుస్తోందని, వార్డు మెంబర్ నుంచి దేశ ప్రధాన మంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ద్వారానే ప్రజాప్రతినిధులుగా ఎదుగుతున్నారనే నిజాన్ని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా ప్రతి మనిషిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన



వాపోయారు. కొండపల్లి ఘటనకు కారకులైన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, మాల మహానాడు నాయకులు శీన, కదిరప్ప, వన్నూరు స్వామి, యనమల లక్ష్మీంద్ర, రామకృష్ణ, ముత్యాలు, రామచంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

రాయదుర్గంలో ...మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

రాయదుర్గం, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మహిళలు, బాలికల భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవిబాబు, అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా సమక్షంలో సీఐ జయా నాయక్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ, ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మహిళల రక్షణ కోసం "శక్తి యాప్" ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్‌లో బటన్ నొక్కగానే పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను రక్షిస్తారని వివరించారు.
అలాగే మహిళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళా రక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని తెలిపారు. చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ఈసందర్భంగా కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు మాట్లాడారు. జిల్లాలో ఎస్పీ గారి నేతృత్వంలో మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేశామన్నారు. క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ గారు మహిళల భద్రతను బలోపేతం చేయాలనే సంకల్పంతో స్త్రీరక్ష పోర్టల్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటా మహిళలు, చిన్నారుల సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు పని చేస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్ వెళ్లకుండా ఇంటి నుండే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం పొందడమే స్త్రీరక్ష పోర్టల్ ఉద్దేశ్యమన్నారు.ఒకవైపు స్త్రీరక్ష పోర్టల్ ... మరోవైపు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

నిట్టూరులో ఫ్రైడే డ్రైడే

యాడి,కి ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాడికి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు శుక్రవారం యాడికి మండలం నిట్టూరు గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సమావేశం ఏర్పాటు చేసి ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి శుక్రవారం ఇంట్లోని నీటి తొట్లను శుభ్రంగా కడిగి, గంటసేపు ఆరబెట్టి అనంతరం నీటిని నింపుకోవాలని సూచించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే సచివాలయంలో ఆశా కార్యకర్త ఎన్ రాజేశ్వరి నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.జ్వరంతో వచ్చే ప్రతి రోగికి డెంగ్యూ,మలేరియా, చికున్ గునియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల నిర్ధారణకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్ శిరీషకు సూచించారు. ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ శిరీష, ఆశా కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

మాజీ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయండి
మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప

మడకశిర, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)
యస్సార్ కుటుంబ సభ్యులకు నమస్కారం 18-04-2026 నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు కేవీ ఉషశ్రీ చరణ్ గారి ఆదేశాల మేరకు మడకశిర మండలంలో మాజీ సర్పంచులు సన్మాన సభ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప గారి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఇ సి మెంబర్ గోవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుపబడుతుంది ప్లేస్ మడకశిర పట్టణం సరస్వతీ విద్యా మందిరంలో టైం ఉదయం 10:00 గంటలకు
కావున మండలంలోని వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచులు ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందిగా కోరుతున్నాము. అదేవిధంగా ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు జడ్పిటిసిలు ఎంపీపీలు మండల నాయకులు నూతనంగా ఎన్నుకోబడిన అనుబంధ విభాగాల అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు మాజీ డీలర్లు మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ లు పంచాయతీ అధ్యక్షులు మాజీ వాలంటీర్లు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము

నేరాలపై ప్రజలకు అవగాహన చేపట్టిన సత్యసాయి జిల్లా పోలీసులు..

పుట్టపర్తి, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసులు "వారధి "కార్యక్రమంతో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలకు, వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు
గ్రామసభలలో అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు, హింసాత్మక చర్యలకు దూరంగా ఉండాలని గ్రామసభల ద్వారా ప్రజలకు సూచించారు. వారధి కార్యక్రమం ద్వారా నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. యువత చెడు అలవాట్లకు లోనవకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు.
మహిళ భద్రత, సైబర్ సేఫ్టీ, శక్తి యాప్ డిజిటల్ మోసాలు మహిళలు బాలికలపై జరిగే నేరాలు డ్రంక్ అండ్ డ్రైవ్ బాల్యవివాహాలు ఫోక్స కేసులు, గంజాయి వలన కలిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన చేపట్టారు.
అలాగే రోడ్డు ప్రమాదాల నియంత్రణకులి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు.
ప్రజలు పోలీస్ శాఖతో సమన్వయం కలిగి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
జిల్లాలో" వారధి" అనే కార్యక్రమం ద్వారా
ప్రజల భద్రత.. పోలీస్ బాధ్యత సమాజంలో ఒక మంచి మార్పు తీసుకురావడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

రీ-సర్వే మరియు రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం

పుట్టపర్తి, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధికారులు మరియు సంబంధిత సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియ, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మరియు రెవెన్యూ సర్వీసుల పురోగతిపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పట్టాదారు పాసుపుస్తకాలు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు 2027 మార్చి నాటికి రీ-సర్వే పూర్తి చేసి పాసుపుస్తకాలు పంపిణీ చేయాలి. మే నెలలో 17 గ్రామాలు, జూన్ నెలలో 12 గ్రామాల్లో పంపిణీకి షెడ్యూల్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పాసుపుస్తకాల ముద్రణలో ఎటువంటి తప్పులు ఉండకూడదని, తప్పులు దొర్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫేజ్-2, ఫేజ్-4 మరియు ఫేజ్-5 రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లు మరియు సబ్-డివిజన్లను 2026 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. సెక్షన్ 22ఏ కింద ఉన్న దరఖాస్తులను ఎస్ఎల్ఏ గడువులోపు పరిష్కరించాలి. తిరస్కరించిన కేసుల్లో స్పష్టమైన కారణాలను తెలియజేస్తూ నోటీసులు జారీ చేయాలని తహశీల్దార్లకు సూచించారు. 32 పైలట్ గ్రామాలకు సంబంధించి వెబ్‌ల్యాండ్ 2.0 పోర్టింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు

వార్షిక రుణ ప్రణాళికపై అవగాహన సదస్సు

యాడికి, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములో శ్రీ వెంకటేశ్వర మండల సమాఖ్య డి ఆర్ డి ఏ కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, మండల కన్వీనర్ దడియాల ఆది చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వార్షిక రుణ ప్రణాళిక, జీవనోపాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘ సభ్యులు చేపట్టే వివిధ జీవనోపాధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక రుణ సదుపాయాలు కల్పించేందుకు నారి, సీఆర్పీల ద్వారా 2026, 27 సంవత్సరానికి ఏసీఎల్‌పీ నిర్వహణను వివరించారు. ఈ సదస్సులో ఏపీఎం చంద్రశేఖర్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ నవీన్, కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సంగీత, వ్యవసాయ శాఖ ఎంపీఈఓ, పశువైద్య అధికారి విజయలక్ష్మి, ఏపీఎన్‌సీఎఫ్ ఎఫ్ఎమ్‌టీ హరి, ఎల్‌హెచ్ నాన్ ఫార్మ్ సీఆర్పీ, సీసీ, ఎల్‌సీ సీసీ,వీవో లీడర్లు, ఎంఎస్ ఓబీలు,ఎఫ్‌పీఓ ఓబీలు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ విద్యానికేతన్ స్కూల్‌పై చర్యలు ఎక్కడ?

ఆదోని, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
ఘటనకు 15 రోజులు... అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహంస్కూల్‌ను సీజ్ చేయాలని ఆర్‌పీఎస్ఎఫ్ డిమాండ్ ఆదోని పట్టణంలో 15 రోజుల క్రితం జరిగిన శ్రీ బాలాజీ విద్యానికేతన్ స్కూల్ ఘటనపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రీది, జిల్లా కార్యదర్శి ప్రదీప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్కూల్ భవనంలో పెచ్చులు ఊడి పడడంతో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) స్వయంగా విచారణ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. స్కూల్ భవనం ఇప్పటికే శిథిలావస్థకు చేరుకుందని, అయినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.
గతంలో కర్నూలులో ఇలాంటి ఘటనలో విద్యార్థి మరణించినప్పుడు వెంటనే స్కూల్‌ను సీజ్ చేసిన అధికారులే, ఇప్పుడు ఆదోనిలో జరిగిన ఘటనపై మాత్రం నోటీసులకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా డీఈఓ, ఆర్జేడీ స్పందించి శ్రీ బాలాజీ విద్యానికేతన్ స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోషన్, చిన్న, రాజు తదితరులు పాల్గొన్నారు

బలహీన వర్గాలకు న్యాయం తెలుగుదేశం పార్టీతోనే: గడ్డా ఫక్రుద్దీన్

ఆదోని, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజలకు నిజమైన న్యాయం జరిగేది కేవలం తెలుగుదేశం పార్టీతోనేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా తెలియజేశారని టిడిపి ఏపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ కమిటీలలో 280 పదవులను ప్రకటించడం ద్వారా సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సమాన ప్రాధాన్యత ఇచ్చి పదవులు కేటాయించారని వివరించారు.
నారా లోకేష్ సేవలను ప్రశంసిస్తూ, చిన్నతనం నుంచే ప్రజాసేవ పట్ల ఆసక్తి కలిగిన నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. విదేశాల్లో విద్య పూర్తి చేసి, వరల్డ్ బ్యాంక్‌లో పనిచేసిన అనంతరం ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా కార్యకర్తల సమస్యలను తెలుసుకుంటూ, "యువగళం" పాదయాత్ర ద్వారా ప్రజల మధ్యకి వెళ్లారని అన్నారు.
అలాగే, నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సమయంలో నారా లోకేష్ ధైర్యంగా ముందుండి పార్టీని నడిపించారని గుర్తు చేశారు. ప్రతి రోజు ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా లోకేష్ నిలిచారని తెలిపారు. ఇటీవల నారా లోకేష్‌కు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే, తొండపు దశరథ జనార్దన్‌ను జాతీయ ఉపాధ్యక్షుడిగా, అహ్మద్ షరీఫ్‌ను రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, షేక్ మొహమ్మద్ నజీర్‌ను జాతీయ హై ఉపాధ్యక్షుడిగా, మాన్వి దేవేంద్రప్పను బీసీ కురువ చైర్మన్‌గా నియమించడం పట్ల అభినందనలు తెలిపారు.
పార్టీలో వివిధ నామినేట్ పదవులు పొందిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ అవకాశాలు కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకు గడ్డా ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

శంకర్ నగర్‌లో పబ్లిక్ టాయిలెట్స్ సమస్య -- జనసేన స్పందన, అధికారుల తక్షణ చర్యలు

ఆదోని, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
ఆదోని శంకర్ నగర్‌లో పబ్లిక్ టాయిలెట్స్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన పార్టీ నాయకులు స్పందించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్పన్న ఆదేశాల మేరకు నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పి.ఎస్. జయరాం, నాయకులు వెంకటేష్, నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత మున్సిపల్ ఏఇ, సెక్రటరీలను అక్కడికే పిలిపించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.
ఈ సందర్భంగా ఏఇ, సెక్రటరీలు స్వయంగా పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశీలించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నిర్ణయించారు. నిర్వహణలో ఉన్న లోపాలను త్వరగా సరిచేసి, ఇకపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జనసేన నాయకుడు యం. పులి రాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించడం పార్టీ లక్షణమని తెలిపారు. శంకర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు పార్టీ అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రజల సమస్యలు ఎక్కడ ఉన్నా అక్కడే స్పందిస్తూ వారి పక్షాన నిలబడటం జనసేన పార్టీ కట్టుబాటుగా కొనసాగుతుందని పేర్కొన్నారు

అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర శిక్షణ కార్యక్రమాలు

కూడేరు, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర శిక్షణ తరగతులు వరంగల్ జిల్లాలో జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుంచి కామ్రేడ్ సి నాగరాజు అరుణ దేశానికి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణోదయ సమైక్య జిల్లా అధ్యక్షులు నాగభూషణం, కామ్రేడ్ గంగాధర, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కమిటీ సభ్యులు, కామ్రేడ్ జంగం,శీను, అరుణోదయ నాయకులు, కామ్రేడ్ రాయుడు రైతుకులీ సంఘం జిల్లా కోశాధికారి, శిక్షణ తరగతుల్లో దాదాపు నాలుగు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు

శ్రీ సత్యసాయి జిల్లాలో పాలిసెట - 2026 పరీక్షకు పక్కా ఏర్పాట్లు

పుట్టపర్తి, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
కలెక్టర్ ఛాంబర్ లో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న పాలిసెట్-2026 ఎంట్రెన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్‌గా ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
మొత్తం 3 కోఆర్డినేటింగ్ సెంటర్ల పరిధిలో పరీక్షలు జరుగుతాయి. ధర్మవరం 6 కేంద్రాలు (2,086 మంది విద్యార్థులు) హిందూపురం 6 కేంద్రాలు (1,885 మంది విద్యార్థులు)కదిరి 5 కేంద్రాలు (1,623 మంది విద్యార్థులు ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం , ఆశా వర్కర్ అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స అందిస్తారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్ల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి కల్పించాలని విద్యుత్, మున్సిపల్ శాఖలను ఆదేశించడం జరిగింది. పోలీసు బందోబస్తుతో పాటు రెవెన్యూ, విద్యా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్లు తనిఖీలు చేపడతాయి.
పరీక్షా సమయం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుంది. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం 9:30 గంటలకే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ సూచించారు

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో పటిష్ఠ...

పుట్టపర్తి, ఏప్రిల్ 17 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక నిఘా..
ఈరోజు జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో పోలీసు శాఖ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించింది. పోలీస్ అధికారులు సిబ్బందితో ప్రధానమైన ప్రాంతాలలో నిఘా నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పలు ప్రాంతాలలో డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.
పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఎటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

AP 4PG 18 - 4- 2026 saturdayqxp_Layout 1 18-04-2026 05:45 AM Page 3

బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం

మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ

గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?

పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.
చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సహాయపడుతుంది.ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది.కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది.తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది.ఇవే కాకుండా%౯౦% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్

కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. "కనీసం కాఫీ అలవాటు కూడా లేదు" అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.

- రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.
- రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూలకాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హెూమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం డయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. "కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు" అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా – పావు కిలో
బిర్యానీ ఆకు – ఒకటి
అల్లం తరుగు – అరస్పూను
పచ్చిమిర్చి – ఒకటి
ఉప్పు – రుచికి సరిపడా
గరం మసాలా – అర స్పూను
వెల్లుల్లి తరుగు – అర స్పూను
జీలకర్ర – అర స్పూను
నూనె – ఒక స్పూను
కొత్తి మీర తరుగు – ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.

తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు

తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

AP 4PG 18 - 4- 2026 saturdayqxp_Layout 1 18-04-2026 05:45 AM Page 4

250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?



కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..

మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి నటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com